01ATP07F_01ATP07F.qxd 07-09-2023 PM 11:04 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 08 సెప్టెంబర్ 2023
పేజీలు : 04



## చంద్రబాబుకు గజమాలతో ఘన స్వాగతం పలికిన
# వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత్రి పెరుమాళ్ల మమతారెడ్డి





చంద్రబాబుకు ఘన స్వాగతం పలుకుతున్న పిజెఆర్ తదితరులు





**అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం గుత్తిపట్టణానికి విచ్చేస్తున్న సందర్భంగా పామిడి మండలం గజరాంపల్లి గ్రామం వ్యాలీ గ్రీన్ గార్మెంట్ హైవేలో వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అదినేత్రి పెరుమాళ్ల మమతారెడ్డి, గార్మెంట్‌లో కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలు నారా చంద్రబాబునాయుడుకి హారతులు ఇచ్చి గజమాలతో ఘన స్వాగతం పలికారు. గుత్తి పట్టణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతంపలికిన ప్లెక్సీలు, డ్రమ్సులు, గాలి బుడగలు, వచ్చిన వారందరినీ ఆకర్షించారు. గుత్తి పట్టణం పసులు మయంగా వారింది. చంద్రబాబునాయుడు రాకతో గుత్తి పట్టణం జనసంద్రంగా మారింది.

# జనప్రభంజనంలో సైకో జగన్ కొట్టుకపోవడం ఖాయం

**- మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**



గుత్తి సభలో మాజీ సిఎం చంద్రబాబు దృశ్యం




**గుత్తి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిడిపికి వస్తున్న ఆదరణలో జన ప్రభంజనంలో సైకో జగన్ కొట్టుకపోవడం, వైకాపా తుడిచిపెట్టుకపోవడం ఖాయమని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోస్యం చెప్పారు. యువగళం కాస్తా ప్రజాగళమైం దన్నారు. అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో గురువారం బాబు గ్యారంటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం మేరకు భారీ బహిరంగసభ నిర్వహించారు. పట్టణ శివారు నుండి రాజీవ్‌సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసకరపాలన సాగుతోంద న్నారు. వైకాపా ఇసుకాసురులకు నిరసనగా ప్రజల కోసం ఇసుక సత్యాగ్రహాలు చేసే పరిస్థితి దాపురించిందన్నారు. జిల్లా రైతుల కోసం గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించి హంద్రీనీవా జలాలను తమ ప్రభుత్వ హయాంలో తరలిస్తే ప్రస్తుత ప్రభు త్వం కేటాయించిన నీటిని విడుదల చేయడంలో విఫల మైందని విమర్శించారు. డీజల్ ధర అధికంగా వుండడంతో ఆటో డ్రైవర్లు సగటున ఏడాదికి 20 వేల రూపాయల చొప్పున ఐదేళ్లకు లక్ష రూపాయలు నష్టపోతున్నారన్నారు. అధ్వాన్నమైన రోడ్లతో ఆటోలు మరమ్మతుకు వాహనమిత్ర కింద ఇచ్చే పది వేలు ఏ మూలకు సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. 42 కోట్లు ఖర్చు పెట్టి కూతురును చూసేందుకు ప్రత్యేక విమానంలో వెళ్లిన నిరుపేద సిఎం జగనేనని ఎద్దేవా చేశారు. 173 కోట్లతో గుత్తి, పామిడిలకు మిడ్‌పెన్నార్ ప్రాజెక్ట్ తమ హయాంలో ప్రారంభిస్తే ఈ నాలుగేళ్ల పరిధిలో 25 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదని విమర్శించారు. అక్కడ ఆయన సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంపద సృష్టించి తద్వారా పేదలను లక్షాధికారులను చేస్తామని హామి ఇచ్చారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్నారు. తమ హయాంలో 16 లక్షల కోట్ల పెట్టుబడులు తెప్పించి 6 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. నూతన విద్యుత్ విధానాన్ని రూపొందిస్తామన్నారు. ఏడాదికి 3 సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం, పిల్లల చదువుకు 18 వేల చొప్పున, నిరుద్యోగులకు 3 వేల భృతి ఇస్తామన్నారు. గతంలో తాము ఇసుకను ఉచితంగా ఇస్తే ప్రస్తుతం వైకాపా నేతలు ఇసుకను దోచుకుంటున్నారని విమర్శించారు. జిల్లాలో ప్రతి చెరువుకు ప్రతి ఎకరాకు నీరు అందిస్తామన్నారు. 90 శాతం రాయితీతో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపడితే ప్రస్తుతం దానిని అటకెక్కించారన్నారు. గుంతకల్లులో మైనార్టీల కాలేజిని నిర్మిస్తే దానిని ఆర్డీఓ కార్యాలయంగా వాడుకుని విద్యార్థులను అన్యాయం చేసిందన్నారు. స్థానిక వైకాపా ఎమ్మెల్యేతో పాటు అతని సోదర ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. ప్లాట్లు వేయాలన్నా 10 లక్షలు, రైల్వే టెండర్లలో 10 శాతం కమీషన్ దండుకుంటున్నారని ఆరోపించారు. బుడగజంగాల వారికి కుల ధృవీకరణపత్రాలను ఖచ్చితంగా ఇస్తామని ఆయన హామి ఇచ్చారు. గుత్తిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. గతితప్పిన పరిపాలనను గాడిలో పెట్టేందుకు టిడిపి చేపట్టిన ప్రజా ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగ స్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పిజెఆర్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి నేత జీవానందరెడి , జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి, పరిటాల శ్రీరామ్, బండారు శ్రావణిశ్రీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడు యాదవ్, కెసి హరి, మాజీ ఎంఎల్‌సి బీద రవిచంద్ర, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివబాల, ప్రకాష్‌నాయుడు పాల్గొన్నారు.

## సంఘీభావ యాత్రలో రఘువీరా



సభలో ప్రసంగిస్తున్న రఘువీరారెడ్డి, చిత్రంలో బాలాజీ, తదితరులు

**హిందూపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

భారత జోడో పేరుతో రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్ర ఏడాది అయిన సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నేత బాలాజీ మనోహర్ నేతృత్వంలో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పరిగి మండలం సేవా మందిరం నుండి హిందూపురం వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం నెహ్రూ, ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి జరిగిన సభలో రఘువీరా మాట్లాడుతూ కేంద్రంలోని 9 ఏళ్ల బిజెపి పాలనపై విమర్శలు గుప్పించారు. అన్ని వర్గాల్లో మోడి విధానాలపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. 2024 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ సారథ్యంలోని కూటమి అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు సుధాకర్, కెటి శ్రీధర్, రా ష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గౌతం, కోటా సత్యం, ప్రభాకర్‌రెడ్డి, షమీవుల్లా, జమీల్, రవుఫ్, కాలవ హరిత, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణతత్వంతో పునీతమైన అనంత

**- ప్రత్యేక పూజల్లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**



అలంకరణలో రాధాకృష్ణులు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నారా చంద్రబాబునాయుడు





గోపికలతో శ్రీకృష్ణులు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

శ్రావణమాసంలో విశిష్టత సంతరించుకునే పండుగల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి ఒకటి. జిల్లా వ్యాప్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి అంటేనే ప్రతి ఒక్కరి మదిలో మెదిలేది ఇస్కాన్ టెంపుల్. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని ఇసా ్కన్ టెంపుల్‌లో ఉదయం హరినామ యజ్ఞం, శ్రీకృష్ణునికి ప్రీతిపాత్రమైన తులసీదళాలతో అర్చన, రాధాకృష్ణులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. సాయంత్రం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇస్కాన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చంద్రబాబుతో ఆలయ మేనేజర్ దామోదరగౌరంగదాస్ ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా, మెమెంటోతో సత్కరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం ఉల్లాసభరితంగా సాగింది. ప్రాంగణమంతా చిన్నికృష్ణులు, గోపికలతో నందనవనాన్ని తలపించింది. ప్రత్యేక పూజల్లో జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజమ్మ పాల్గొన్నారు. శ్రీనృత్యకళ నిలయం గురువు సంధ్యామూర్తి శిష్య బృందం సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరించారు. 6గంటల సమయంలో తెప్పోత్సవం, గరుడసేవ, దీపోత్సవాలతో ఆధ్యాతి ్మకత సంతరించుకుంది. రాత్రి మహాపుష్పాభిషేకాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. హరే కృష్ణ హరే కృష్ణ నామంతో భక్తులు కీర్తనలు ఆలపించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఒకటవరోడ్డు శ్రీకాశీవిశ్వేశ్వర కోదండరామాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ ప్రాంగణంలోని స్వామివారి మూలవిరాట్టుకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ నిర్వాహణాధికారి రమేష్‌బాబు, అర్చకులు నరసింహాశాస్త్రి, కిషోర్, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అదేవిధంగా గీతామందిరం, మూడవ రోడ్డులోని ఉడిపి మఠం, కమ్మ భవన్ ఎదురుగా వున్న యాదవ కళ్యాణమండపంలో విశేషపూజలను ఆలయ అర్చకులు సురేష్ నిర్వహించారు.

## సచివాలయాల్లో సిబ్బంది ఉన్నా..
# జరగని పనులు..పాటించని సమయపాలన



కనీసం తాళాలు కూడా తెరవని చింతలపల్లి సచివాలయం




తిప్పనపల్లి సచివాలయం ఉదయం 10:40 గంటలకు సిబ్బంది కోసం వేచి ఉన్న ప్రజలు

**శెట్టూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

శెట్టూరు మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయాల్లో సిబ్బంది తగిన సమయానికి హాజరు కాకుండా వారికి ఇష్టం వచ్చినప్పుడు సచివాల యానికి వచ్చి చుట్టం చూపుగా వచ్చి వెళ్తున్నారని వాదన ప్రజల నుంచి బలంగా వినిపిస్తోంది. వివరాల్లోకి వెళితే, కైరేవు సచివాలయంలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది పలుమార్లు పై అధికారులు హెచ్చరించినా కూడా సమయానికి మాత్రం వీరు రారు. ఇక్కడ పూర్తిస్థాయి సిబ్బంది ఉన్నా కూడా ప్రజలకు అందుబాటులో మాత్రం ఉండరు. మారుమూల ప్రాంతమైన బొచ్చుపల్లిలో సిబ్బంది కూడా ఇష్టానుసారంగా విధులకు హాజరవుతూన్నరని అక్కడ ప్రజలు వాపోతున్నారు. చిన్నంపల్లిలో పూర్తిస్థాయి సిబ్బంది ఉన్నా కూడా సమయానికి ఇకరు ఇద్దరు మాత్రమే హాజరనవుతూ మిగతావారు వారికి ఇష్టం వచ్చినప్పుడు వెళ్తున్నారని ప్రజలు తెలియజేశారు. యాటకల్లు సచివాలయం కూడా ఇదే విధంగా సిబ్బంది వ్యవహరిస్తున్నారు. ప్రధాన దారికి ఆనుకునే ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రాన్ని సంపద నుంచి చెత్త కేంద్రంగా మార్చినారు, కనీసం అటుగాచూసిన దాఖలాలు కూడా లేవని అక్కడ పరిసరాన్ని చూస్తే తెలుస్తుంది. చింతర్లపల్లి సిబ్బంది కూడా సమయ పాలన పాటించడంలో పూర్తిగా విఫలమయ్యారని, పలు మార్లు పై అధికారులకు తెలియజేసినా కూడా వారిపై ఎటువంటి శాఖపరమైన చర్యలు తీసుకోవడం గమనార్హం. కనకూరు సచివాలయం ఈ సచివాలయానికి, పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో

మిగతా 3లో...

# నారా చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం



- పుష్పగుచ్ఛం అందించిన మాజీ శాసనసభ్యులు వైకుంఠం
- భారీ జన సందోహం మధ్యం తపోవనం సర్కిల్‌లో ఘన స్వాగతం
- 300 వాహనాలలో గుత్తి సభకు అర్బన్ టిడిపి శ్రేణులు

**అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తపోవనం సర్కిల్‌లో అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. గురువారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుత్తి పర్యటన వెళ్తున్న సందర్భంగా నగరంలోని తపోవనం సర్కిల్‌లో అర్బన్ టిడిపి శ్రేణులతో కలిసి మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి చంద్రబాబునాయుడుకు స్వాగతం పలికారు. క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం చంద్రబాబునాయుడుతో కలిసి ఆయన వాహనంలో బయల్దేరి, ఇస్కాన్ టెంపుల్‌లో పూజలు నిర్వహించారు. అనంతరం, గుత్తి బహిరంగసభకు బయల్దేరి వెళ్లారు.

**300 వాహనాలతో గుత్తి సభకు అర్బన్ టిడిపి శ్రేణులు :**

మిగతా 3లో...

# ఎపిలో రైతు బ్రతకాలంటే వైఎస్ జగన్ గద్దె దిగాలి

**- రైతు భరోసా కేంద్రాలు దగా కేంద్రాలుగా మారాయి - టిడిపి అధినేత చంద్రబాబునాయుడు**




సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

**అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు బ్రతకాలంటే వైఎస్.జగన్ గద్దె దిగాలి. ఈ వాస్తవాన్ని ప్రతి రైతు గుర్తుంచుకోవాలి. రైతుల కష్టాలు, బాధలు గమనించే అన్నదాత పథకం తీసుకురావాలనుకున్నాను. అధికారంలోకి రాగానే ప్రతి రైతుకి ఏటా రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తాను. దేవుని దయతో రాష్ట్రానికి ఆదాయం పెరిగితే రైతులకు ఇంకా మంచి సాయం చేస్తాను. ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తానని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో వ్యవసాయ సంక్షోభంపై ప్రజా వేదిక కార్యక్రమంలో గురువారం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మాట్లాడారు. రైతులు వ్యవసాయ రంగ నిపుణులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.. రైతులు సంతోషంగా ఉంటేనే సమాజం బాగుపడుతుంది. జగన్‌రెడ్డి సాగును చంపేసి రైతును ముంచేశాడని, పోలవారాన్ని గోదాట్లో ముంచేసి రాష్ట్రానికి ద్రోహం చేశారు. పొలాల ముఖం చూడని ముఖ్యమంత్రికి రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని భూములు అనంతపురం జిల్లాలో ఉన్నాయని వేరుశనగ పంట ఈ సంవత్సరం దెబ్బతినిందని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా చూడాలన్నదే టీడీపీ ధ్యేయం అన్నారు. ఉమ్మడి

మిగతా 3లో...

02ATP27_02ATP27.qxd 07-09-2023 PM 10:54 Page 1



# సంవత్సరం పూర్తి చేసుకున్న జోడో యాత్ర

**బొమ్మనహాళ్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు రాహుల్ గాంధీ భారతదేశంలో జోడోయాత్ర చేపట్టి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు మోడీ హటావో.. దేశ్ బచావో అంటూ నినాదాలు చేశారు. కార్యకర్తలు అందరూ ఐక్య మత్యంగా ఉండి బడుగు బలహీన వర్గాల ఓటు బ్యాంకును కాంగ్రెస్‌కి మళ్లించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ఎస్ఎస్ అభిప్రాయాలను పక్కదారి పట్టించాలంటే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని సంజీవరెడ్డి, అల్తాప్, మురళీ, బాషా, రాజు, ఫకృద్దీన్, నూర్ మహ్మద్, పక్కీరప్ప, మండల ప్రజలకు పిలుపునిచ్చారు.

# టిడిపి అభ్యర్థి ప్రకటనపై సంబరాలు జరుపుకున్న తెలుగు తమ్ముళ్లు



మిఠాయిలు పంచుకుంటున్న తెలుగు తమ్ముళ్లు

**బొమ్మనహాళ్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని టిడిపి తెలుగు తమ్ముళ్లు గురువారం సంబరాలు జరుపుకుని మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం మండల కన్వీనర్ బలరామిరెడ్డి, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు కె.కేశవరెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు రాయదుర్గం అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేరు ప్రకటన చేయడంపై కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చే సినట్లు వారు తెలిపారు. టీడీపీ పార్టీ రాయదుర్గం నియోజకవర్గంలో వాల్మీకి ముద్దుబిడ్డను మంచి మెజార్టీతో గెలిపించుకోవడానికి టీడీపీ కార్యకర్తలు, సైనికుల్లా పని చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ మండల కన్వీనర్ చలపతి, నవీన్, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఎర్రగుట్ల వెంకటేషులు, మండల యూత్ అధ్యక్షులు రాము, క్లస్టర్ ఇన్‌చార్జ్ ధనుంజయ, మాజీ సర్పంచు కేశవప్ప, గోరంట్ల వెంకటేషులు, సంగప్ప, సైకిల్‌షాపు హనుమంతు, నర్స రీ శ్రీనివాసులు, గ్యాస్ గోవిందు, మోహన్, అప్పారావు, ప్రభు, కొల్హాపురం బాబు, వారితోపాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటాద్రిపల్లి చల్లా రాజగోపాల్ నాయుడు వర్ధంతి

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



వెంకటాద్రి పల్లి చల్లా రాజగోపాల్ నాయుడు (ఫైల్‌ఫోటో)

క్రీడలకే వన్నె తెచ్చి ప్రముఖ క్రీడాకారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకటాద్రి పల్లి చల్లా రాజగోపాల్ నాయుడు 24 వర్ధంతి ఆయన సేవలు చిరస్మరణీయం క్రమశిక్షణకు మారుపేరు వృత్తిని దైవంగా భావించి ఎంతో మంది క్రీడాకారులను తయారు చేసి కళ్యాణదుర్గం జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేసి రాజగోపాల్ నాయుడు వర్ధంతి సందర్భంగా స్థానిక చల్లా కాంప్లెక్స్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి సొంత తమ్ముడు జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులుచల్లా రాజశేఖర్‌చౌదరి, ఆయన శిష్యులు జర్నలిస్టులు లింగప్రసాద్, ఓబుళరాజు, కౌన్సిలర్ సుధీర్, పులాగోవింద్, ముస్తాక్, తులసన్న, శ్రీనివాస్‌గౌడ్, రోజ్లీ రాజేష్, ఆయన కుమారుడు జడ్పిహెచ్ఎస్ నార్త్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ కిరణ్‌చౌదరి, రాష్ట్ర ఉత్తమ స ఆమాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, చల్లా రాహుల్, రాజేంద్ర, చంద్రమౌళి, ఛాయపురంమురళీ, అల్లుడుఈశ్వరయ్య, పాల్గొని ఆయనసేవలు కొనియాడా రు. ఇంకా కార్యక్రమంలో సెలిన చౌదరి, విద్యుల్లత, వినయ, సుజనా, ఆనంద్, ఎల్ఐసి మురళీ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ప్రభుత్వ హాస్టల్ వసతి గదులకు మరమ్మత్తులు చేపట్టండి

**- కళ్యాణదుర్గం ఆర్డిఓని కలిసిన జేఏసి నాయకులు డిమాండ్**

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



ఆర్డిఓకి సమస్యలను వివరిస్తున్న జేఏసీ నాయకులు

కళ్యాణదుర్గంలో హాస్టల్ నెంబర్ 3 ప్రభుత్వ హాస్టల్ వసతి గృహాన్ని సందర్శిస్తూ హాస్టల్‌లో గదులపై భాగంలో లీక్ కావడంతో వర్షపు నీరు నేరుగా విద్యార్థులు గదిలోకి చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పండుకోవడానికి చదువుకోవడానికి అసౌకర్యంగా ఉంటుందని బెడ్ సీట్లు పుస్తకాలు లగేజీ బాక్సులు దెబ్బతింటున్నాయని ఈ సమస్య వర్షాకాలంలో తీవ్రంగా ఉంటుందని ఈ గదులకు మరమ్మత్తులు చేయాలని, గదులు అపరిశుభ్రంగా ఉన్నాయని రీ పెయింటింగ్ చేయించాలని అలాగే కొన్ని గదులలో రీ సౌండ్‌లో ఫ్యాన్లు తిరగడం వల్ల చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థుల ద్వారా తెలుసుకోవడం జరిగింది. వెంటనే లీక్ అవుతున్న గదులను గుర్తించి ఆ గదులకు మరమ్మత్తులు చేసి హాస్టల్ మొత్తానికి రీ పెయింటింగ్ చేయించి రీ సౌండ్ వస్తున్నటువంటి ఫ్యాన్లను తొలగించి కొత్త ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని కళ్యాణదుర్గం ఆర్డిఓకి వినతిపత్రం ద్వారా తెలియపరుస్తూ సంబంధించిన అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలన్నారు.

# బిసలమానేపల్లి అంగన్‌వాడి కేంద్రంలో పౌష్టికాహారవారోత్సవాలు

**లేపాక్షి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

మండలంలోని బిసలమానేపల్లి అంగన్‌వాడి కేంద్రంలో అంగన్‌వాడి కార్యకర్తలు గీత, మమతల ఆధ్వర్యంలో పౌష్టికాహారవారోత్సవాలను గురువారం నిర్వహించారు. సెప్టెంబర్ 1నుండి 30వతేదీ వరకు పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు ఆహార విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారు వివరించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారికి కలిగే లాభాలను వివరించారు. గర్భవతులు, బాలింతలు మొలకఎత్తిన గింజలు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, పండ్లు, తదితర పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గర్భవతులు, బాలింతలు ఏ సమస్య వచ్చినా వెంటనే ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయించుకోవాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సహాయకురాలు చౌడమ్మ, బాలింతలు, గర్భతులు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి

# రథోత్సవం



ప్రత్యేక అలంకరణలో స్వామివారు, రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలో వెలసిన శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి బ్రహ్మరథోత్సవం వైభవంగా జరిగింది. అదేవిధంగా ఆలయంలో స్వామివారికి కళ్యాణోత్సవం, తులాభారం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి బ్రహ్మరథోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆ స్థలం మాదే అని హైకోర్టు కూడా తీర్పు ఇచ్చింది



మీడియాతో మాట్లాడుతున్న సుంకు బద్రీనాథ్, తదితరులు

**హిందూపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

పట్టణంలోని లేపాక్షి రోడ్డులో శ్రీషిరిడిసాయిబాబా ఆలయం సమీపంలో వున్న రెండు ఎకరాల భూమి తమదేనని ఇదే విషయం హైకోర్టు కూడా తీర్పు ఇచ్చిందని మండీ మర్చంట్ వ్యాపారులు సుంకు బద్రీనాథ్, కట్ల రాజేష్ తదితరులు తెలిపారు. గురువారం ఉదయం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. రెండు రోజుల క్రితం ఆ స్థలం స్వాధీనం కోసం వీరు వెళ్లగా ఈ జాగా ఆలయ భూమి అని దేవాదాయశాఖ ఇఒ, స్థానికంగా అంగళ్లు నిర్వహిస్తున్న వారు అడ్డుకున్న విషయం తెలిసిందే. దీనిని ఖండిస్తూ నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ దాత నానెప్ప శ్రీఅనంత పద్మనాభస్వామి ఆలయానికి రాసి ఇచ్చిన దాన పత్రంలో సర్వే నెంబర్ 131/3సి కింద తమ రెండు ఎకరాల భూమి లేదని స్పష్టం చేశారు. కందూరి లక్ష్మయ్య వంశీయులతో భూమిని కొనుగోలు చేశామన్నారు. అయితే వాస్తవాలు తెలుసుకోకుండా దేవాదాయశాఖ వారు వ్యవహరిస్తున్నందున హిందూపురంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో తాము పిటిషన్ వేయగా దేవాదాయశాఖది కాదు ఈ భూమి అని తీర్పు వచ్చిందన్నారు. అయినా వారు అడ్డు తగులుతుండడంతో అనంతపురంలోని జిల్లా కోర్టు, హైకోర్టును తాము ఆశ్రయించగా కింది కోర్టులు ఇచ్చిన తీర్పునే సమర్థిస్తూ తమకు అనుకూలంగా జడ్జిమెంట్ వచ్చిందని వివరించారు. ఈ మేరకు ఈ స్థలంలో తాము రిజి స్ట్రేషన్‌లు కూడా చేశామని వెల్లడించారు. మా భూమిలో మేము వెళితే అడ్డు తగులుతున్నారని డిఎస్‌పికి కూడా బుధవారం ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటికైనా వాస్తవం తెలుసుకుని ఆ స్థలం హక్కుదారులైన తమకు అడ్డంకులు సృష్టించరాదని కోరారు.

# ఈ నెల 11న పిఎం నేషనల్ అప్రెంటిషిప్ మేళా

**లేపాక్షి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

ఉపాధి మరియు శిక్షణశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 11వతేదీన లేపాక్షి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో పిఎం నేషనల్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాయపరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాకు ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలో ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ 10వ తరగతి, ఐటిఐ మార్కుల జాబితా, ఎన్‌టిసి సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, ఫోటోలు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ లేదా రేషన్‌కార్డు, బ్యాంకు పాసుపుస్తకం, కులధృవీకరణప త్రాలతో కలిపి మూడు సెట్లతో హాజరై ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పరిశ్రమలకుచెందిన అధికారులు, యాజమాన్యం పాల్గొని పరిశ్రమల్లో అవసరమైన ఐటిఐఉత్తీర్ణులైన అభ్యర్థులకు అప్రెంటిషిప్ అవకాశాలు కల్పించి అప్రెంటిషిప్‌మేళాను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# నేర ఆధారాలు సేకరించే సాంకేతిక పరికరాలు పరిశీలించిన జిల్లా ఎస్పి



క్రైమ్ స్పాట్‌లో వాడే సాంకేతిక పరికరాలను పరిశీలిస్తున్న ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**

ఏదైనా నేరానికి సంబంధించి ఆధారాలు సేకరించే నూతన సాంకేతిక పరికరాలను శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి పరిశీలించారు. గురువారం పుట్టపర్తి ఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్రైం స్పాట్‌క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ పరికరాలు, వాహనాలను ఆయన పరిశీలించి వాటి పనితీరు, ఆధారాల సేకరణలో వినియోగించే విధానం గురించి పోలీస్ నిపుణుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, జిల్లాలోకదిరి, ధర్మవరం, పుట్టపర్తి సబ్ డివిజన్ల పరిదిలో మూడు క్రైమ్ స్పాట్ క్లూస్ టీమ్‌లు, ఫింగర్ ప్రింట్స్‌కు సంబంధించిన టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హత్యలు,అనుమానాస్పద మృతులు, దొంగతనాలు, బాంబు బ్లాస్టింగ్ వంటి పలు నేరాలు జరిగినప్పుడు సంఘటనా స్థలంలో సేకరించే సాక్ష్యాధారాలే ఆ కేసు చేతనకు మూలాధారాలుగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించి కేసు బలమైన ఎవిడెన్స్‌గా వాటిని నిలిపి రికార్డులలో ఉండేలా చూసుకోవాలన్నారు. నేరాలపై తక్షణమే స్పందించి ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగేలా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా క్రైం స్పాట్ క్లూస్ టీం సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి సిఐ సుబ్బరావు, ఫింగర్ ప్రింట్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ఆర్ఐ నారాయణ, పోలీస్ సిబ్బంది ఆర్ఐ నారాయణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ కిట్లు పంపిణీ

**కొత్తచెరువు, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువులో జనసేన పార్టీ సభ్యత్వ తీసుకున్న వారికి మండల కన్వీనర్ పూల శివప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదును జనసేన పార్టీకార్యాలయంలో ప్రారంభోత్సవం చేసి అందజేయడంజరిగిందన్నారు. పార్టీ ఐడి కార్డు, బ్యాగుతో పాటు ఈ ఐడి కార్డు కలిగిన జనసేన కార్యకర్తలు ప్రమాదావ శాత్తు మరణిస్తూ వారి కుటుంబానికి రూ.5 లక్షలు, తక్షణ సాయంగా రూ.50వేలు వారి కుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సూర్యనారాయణ, నరేంద్రభూపతి, మేడాపురంసల్లప్ప, గంగావతి, ఓబిరెడ్డి, కత్తి శ్రీనివాసులు, బాలినేని గంగాద్రి, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ ఫిజిషియన్‌పై ప్రజలకు అవగాహన



ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**

మండల పరిధిలోని నిడుమామిడి గ్రామంలో ఫ్యామిలీ ఫిజియన్ కార్యక్రమంపై జిల్లా నోడల్ అధికారి డాక్టర్ సెల్వియ సాల్మన్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణయ్యలు పరిశీలించి ప్రజలకు అవగాహన కలి ్పంచారు. ఈ కార్యక్రమం ద్వారాప్రజలకు అందించే సేవలు, వ్యాధి నిరోధక టీకాలు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహనకల్పించి 104 నందు అందించు సేవలు,ల్యాబ్ పరీక్షలపై వివరించారు. ప్రజలు సిడి, ఎన్‌సిడి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జోత్స్న, ఎంఎల్‌హెచ్‌పి సుస్మిత, ఆరోగ్య కార్యకర్తలు శివ,మంజుల వాణి, ఆశా కార్యకర్తలు ముంతాజ్, నిర్మల, హసిన, పార్వతమ్మ,104 సిబ్బంది లక్ష్మిపతి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి అద్దాలు పంపిణీ



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ

**బుక్కపట్నం రూరల్, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**

మండల పరిధిలోని సిద్ధరాంపురం గ్రామంలో డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు అవ్వతాత కమ్యూనిటీ ఐ స్క్రీనింగ్ క్రింద గురువారం శ్రీసత్యసాయి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్.వి.కృష్ణారెడ్డి చేతుల మీదుగా కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఆప్తమాలిక్ అధికారులు డా.బషీర్ అహ్మద్, అనిల్‌కుమార్‌లు ఈ కంటి అద్దాల పంపిణీ చేశారు. ఈ పథకం క్రింద 60 సంవత్సరాలు వయస్సు నిండిన అవ్వతాతలకు కంటి పరీక్షలు నిర్వహించి 173 మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, త్వరలో మిగిలినవారు కూడా కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు నిర్వహకులు తెలియజేశారు. కాగా, ఈ పథకం కింద ఉచితంగా ప్రభుత్వం కంటి అద్దాలు పంపిణీ చేయడం పట్ల గ్రామస్తులు,ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ ఎం.వి.రమణయ్య, హెల్త్ సూపర్‌వైజర్ లింగా రామ్మోహన్, హెల్త్ అసిస్టెంట్ మురళీకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పి సుమలత, ఎఎన్ఎం రాధా, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# 10న వీరశైవ లింగాయతీల జనజాగృతి సమావేశం

**- సాధకులకు సన్మానం.... విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు**



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న అఖీలభారత వీరశైవ లింగాయతీల మహాసభ నాయకులు

**బళ్లారి, సెప్టెంబర్07, ప్రభాతవార్త ;**

అఖీల భారత వీరశైవ లింగాయతీ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన నగరంలోని స్థానిక ఎస్‌జీ కాలేజీ మైదానంలో బృహత్ జనజాగృతి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు, మహాసభ నాయకుడు రేణుకప్రసాద్ తెలిపారు. నగరంలో స్థానిక బసవభవన్‌లో పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన పరమపూజ్య హానగల్ కుమారస్వామి 156వ జయంతోత్సవం సందర్భంగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో సమాజ ప్రముఖుడు బళ్లారికి చెందిన డా.ఎన్.తిప్పన్నకు ఘన సన్మానం జరుగుతుందన్నారు. అలాగే వివిధ రంగాల్లో విశేష సాధనలు కనబరిచిన సాధకులకు సత్కారంతో పాటు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ప్రశస్తి ప్రదానం జరుగుతుందని చెప్పారు. ప్రశస్తి ప్రదాన కార్యక్రమాన్ని ఎస్‌జీ కాలేజీ మైదానంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదే సందర్భంలో బళ్లారి, విజయనగర జిల్లాల్లో 2022-23 సంవత్సరపు ఎస్ఎస్ఎల్‌సీ, పీయూసీలో అత్యధిక మార్కులు సాధించిన 4 వేల మందికి పైగా విద్యార్థులకు రూ.2 వేలు చొప్పున నగదుతో పాటు జ్ఞాపికలను అందజేస్తామన్నారు. అదేరోజున రాత్రి 10 గంటల వరకు వివిధ సాంస్కృతిక, కళా ప్రదర్శనలు జరుగుతాయని చెప్పారు. ఈ సందర్భంలో జిల్లా అధ్యక్షుడు చానాళ్ శేఖర్, వీరశైవ విద్యావర్ధక సంఘం కార్యవర్గ సభ్యులు మేటి పంపన్నగౌడయాళ్పి, ఎస్.మల్లన్నగౌడ, కోరి విరుపాక్షప్ప, మహాసభ నాయకులు, జిల్లా కార్యదర్శి వీరేష్‌గంగావతి, ఆర్‌హెచ్ఎం చెన్నబసయ్యస్వామి, అంగడి శంకర్, ఆర్.గంగన్న, సౌమ్య, రూప తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్.... వన్ ఎలక్షన్ సమితికి మాజీ రాష్ట్రపతిని నియమించడం సరికాదు

**- ప్రధాని నరేంద్రమోదీ ఐరన్‌లెగ్ అవతారం**

**- మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప**



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వి.ఎస్.ఉగ్రప్ప

**బళ్లారి, సెప్టెంబర్07, ప్రభాతవార్త ;**

వన్ నేషన్... వన్ ఎలక్షన్ విషయంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సమితి ఏర్పాటు చేసి సమితికి ఒక మాజీ రాష్ట్రపతిని నియమించడం సరికాదని బళ్లారి మాజీ ఎంపీ, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.ఎస్.ఉగ్రప్ప ఆరోపించారు. బళ్లారిలో గురువారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన 1996 నుంచి లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ చేయకుండా ఇప్పుడు రిజర్వేషన్ గురించి ప్రధాని మోదీ మాట్లాడుతున్నారని, జమిలి ఎన్నికలు తీసుకురావాలని చూస్తున్నారని, ఇది అంత సులభంకాదని ప్రధాని తెలుసుకోవాలని పునరుద్ఘాటించారు. దేశంలో ఐరన్‌లెగ్ ఎవరైనా ఉంటే అది ప్రధాని నరేంద్రమోదీయేనని వ్యంగ్యంగా మాట్లాడిన ఉగ్రప్ప, మోదీ కర్ణాటకకు వచ్చారు, ఇక్కడ బీజేపీ ఓటమి పాలయ్యింది. పశ్చిమ బెంగాల్‌లో అలాగే జరిగింది. పీఎం మోదీ ఈ దేశంలోని ఐరన్‌లెగల్‌గా అభివర్ణించారు. తాను చేసిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా జారీలోకి తీసుకురాలేకపోయారని, నల్లధనం విదేశాల నుంచి తెప్పిస్తానని, ఆ డబ్బును భారతదేశ ప్రజలకు పంపిణీ చేస్తానని తెలిపిన మోదీ, ఇప్పుడు విదేశాల్లో ఉన్న భారతదేశపు బ్లాక్ మనీ ఎందుకు తెప్పించలేకపోయారో దేశ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మూడునెలలు గడుస్తున్నా విధానపరిషత్, విధానసభల్లో ప్రతిపక్ష నాయకుల ఎంపిక జరగలేదు. జాతీయస్థాయిలో 28 రాజకీయ పార్టీలు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, రాహుల్, సోనియాగాంధీ మార్గదర్శకంలో కాంగ్రెస్, మద్దతు ఇచ్చే ఇతర పార్టీలతో కలిసి ఇండియా అనే పేరుతో కూటమి చేసుకున్నందుకు ప్రధాని నరేంద్రమోదీ దేశానికి ఉన్న ఇండియా పేరును భారత్ గా మార్చాలన్న కుట్ర పన్నుతున్నారని, మోదీ ఎందుకింత ఆవేశపూరిత నిర్ణయాలకు తీసుకుంటున్నాడో అర్థంకావడం లేదని ఉగ్రప్ప తెలిపారు. హఠాత్తుగా దేశం పేరును మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మనకు భారత్, ఇండియా ఒక్కటే. సమస్య ఏమీ లేదు. అయితే దీనినే ఒక సమస్య చేసి ప్రజల్ని ప్రలోభ పెట్టేందుకు, ఎన్నికల్లో దీనిని ఒక అస్త్రంగా చేసుకునేందుకు ప్లాన్ చేసుకుంటున్నారని, దేశ ప్రజలు ఇది గమనిస్తున్నారని చెప్పారు. రాహుల్‌గాంధీ కన్యాకుమారి టూ కాశ్మీర్ భారత్ జోడో యాత్రకు ఒక సంవత్సరం పూర్తి అయ్యిందని, దేశంలో ఎంతోమంది పాదయాత్రలు చేసినా భారత్ జోడో యాత్రతో దేశంలో సమైక్యత, సామరస్యం, తీసుకొచ్చే నేపథ్యంలో రాహుల్‌గాంధీ ఉత్తమ సాధన కనబరిచారు. ఆయనను తీవ్రంగా విమర్శించిన వారు నేడు నోరు మెదపడంలేదని చెప్పారు. ఈ సందర్భంలో కేపీసీసీ మీడియా ప్రతినిధి, వెంకటేష్‌హెగడే, మోకా-రూపనగుడి బ్లాక్ కాంగ్రెస్ సమితి ప్రధాన కార్యదర్శి సంగనకల్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నందగోకులాన్ని తలపించిన ప్రశాంతి నిలయం







ప్రశాంతి నిలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకల దృశ్యాలు





**పుట్టపర్తి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**

సాయి భక్తజన సంద్రంతో గురువారం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల సందర్భంగా ప్రశాంతి నిలయం నందగోకులాన్ని తలపించింది. శ్రీకృష్ణజన్మాష్ట వేడుకలతో పులకరించి, భక్తజన పర్వశంతో భగవాన్ సత్యసాయి బాబా సన్నిధి సాయికుల్వంత్ సభా మందిరం ప్రత్యేక అలంకరణతో దేదీప్యమానంగా అలరారింది. ద్వాపర యుగం నాటి శ్రీకృష్ణలీలా మాధుర్యం, కలియుగం నాటి శ్రీసత్యసాయి దివ్యవైభవం మిళితమై గుభాళించాయి.

పవిత్ర పుణ్యక్షేత్రం పుట్టపర్తిలోని గోకులం నుండి సత్యసాయి బాబా అమితంగా ప్రేమించే లేగ దూడలు, లేడికూనలు, పశుపక్షాదులను సాయికుల్వంత్ సభామందిరంలోకి తీసుకువచ్చి శ్రీసత్యసాయిసెంట్రల్ ట్రస్ట్‌మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, సాయి విద్యార్థులు, భక్తులు వాటికి పాలు, పళ్ళు, ప్రసాదాలను తినిపించారు. శ్రీకృష్ణుని లీల అవతారినికి విశేష ప్రాధాన్యత నిచ్చే భగవాన్ సత్యసాయి బాబా గత స్మృతులను నెమరు వేసుకున్నారు.

లో క కళ్యాణార్థం అవతరించిన శ్రీకృష్ణుని లీలా వైభవాన్ని సమ్మిళితం చేస్తూ విద్యార్థులు సాంస్కృతిక నృత్యనాటిక ప్రదర్శనలు చేశారు. సంగీత విభావరి భక్తి గేయాలాపనలు ఆలపించి భక్తుల్ని మైమరపించేలా చేశారు. దేశ విదేశీ అశేష జనవాహిని ఈ వేడుకలలో పాల్గొని తరించారు. భక్తులకు ప్రసాదాలు అందించిన అనంతరం మహామంగళ హారతితో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి.

# మొదటి ఓటు.. బంగారు భవిష్యత్తుకు మెట్టు

## - పవన్‌కళ్యాణ్‌కు ఓటేద్దాం జనసేనను గెలిపిద్దాం.. - క్షేత్రస్థాయిలో పర్యటించి ఓటర్లను నమోదు చేయించండి
## - అనంతపురం జిల్లా అధ్యక్షులు, అర్బన్ ఇన్‌చార్జ్ టిసి.వరుణ్

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి కల్పించిన ప్రాథమిక హక్కు ఓటు. సమాజ తలరాతను మార్చే అలాంటి ఓటు నిజాయితీ నిబద్ధత కలిగిన పవన్ కళ్యాణ్‌కు వేద్దాం.. జనసే నను గెలిపిద్దాం అని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి.వరుణ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సప్తగిరి సర్కిల్‌లోని పార్టీ కార్యాలయంలో నగర, జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. యువతతోపాటు వివిధ రంగాల ప్రజల్లో జనసేన పార్టీ పట్ల ఉన్న సానుకూల వైఖరిని ఓటుగా మార్చే బాధ్యతను ప్రతి ఒక్క జన సైనికుడు తీసుకోవాలన్నారు. వారివారి పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులను ఓటర్లుగా చేర్పించే క్యాంపెయిన్‌ను విస్తృతంగా సమర్థవంతంగా నిర్వహిం చాలన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా మనమందరం ఐక్యమత్యంతో ముందుకెళ్దాం అన్నారు. మొదటి ఓటు జనసేనకే అన్న నినాదంతో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని టిసి. వరుణ్ నగర, జిల్లా నాయకులకు, జనసైనికులకు, వీర మహిళలకు, కార్యవర్గ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా నగర కమిటీ సభ్యులు, నాయకులు, జనసైనికులు వీర మహి ళలు, అభిమానులు పార్టీ శ్రేణు లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

# పర్యవరణ పరిరక్షణ మనందరి బాధ్యత - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

పర్యవరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. అంతర్జాతీయ నీలి ఆకాశం కోసం స్వచ్ఛమైన గాలి దినోత్స వంను పురస్కరించుకుని నగరంలోని సెంట్రల్ పార్క్‌లో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. ధూళి, పొగలేని స్వచ్ఛమైన గాలి మనిషికి జీవితాలకు ఎంతో అవసరమని మేయర్ వసీం పేర్కొన్నారు. గాలి, నీటి వనరులను కలుషితం కావడం వల్ల ఊపిరితిత్తులు, గుండె యొక్క తీవ్రమైన రుగ్మతలకు దారి తీస్తు ందన్నారు. ప్రతి ఇంటిలోనూ మూ డు నాలుగు వాహనాలు ఉండ డం కూడా కాలుష్యం పెరగడానికి కారణమవుతున్నాయని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, అని ల్‌కుమార్‌రెడ్డి, జయలలిత, అంకె కుమారమ్మ, అదనపు కమిషనర్ రమణారెడ్డి, ఎస్ఈ నాగమో హన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిషోర్‌రెడ్డి, హార్టికల్చర్ అసోషియేషన్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, డీఈలు రాంప్ర సాద్, శేఖర్‌లతోపాటు సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న మేయర్ తదితరులు

# ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాలు చేసి నిరంతర విధ్యుత్ సరఫరా చేయాలి

## - తహశీల్దార్ కార్యాలయం ముందు అంబేద్కర్ కాలనీ వాసుల ధర్నా

పామిడి, సెప్టెంబర్ 07 ప్రభాతవార్త

మా కాలనీకి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని జాతీయరహదారి ప్రక్కనున్న అంబేద్కర్ కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలంటూ అంబేద్కర్ కాలనీ వాసులు గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కొన్నేళ్ళ నుండి 350 కుటుంబాలు అంబేద్కర్ కాలనీ జీవనం సాగిస్తున్నాయని విధ్యుత్ సరఫరా లేకపోవటం కారణంగా కాలనీలోని దళిత వర్గాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. కాలనీ వద్ద 100 కేవి విధ్యుత్ ట్రాన్స్‌ఫార మ్మర్‌ను ఏర్పాటు చేస్తుండగా ఇక్కడి పొలం నాదంటూ ఒక ఉన్నత స్థాయి వ్యక్తి అడ్డు పడటం ద్వార ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి అంబేద్కర్ కాలనీకి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించి నిరంతర విధ్యుత్ సరఫరా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం వారు డిమాండ్లతో కూడిన వినతీప త్రాన్ని తహశీల్దార్ సునీతా బాయి, ఆర్ఐ క్రాంతి కుమార్‌కు అందజేయగా స్పందించిన వారు సమస్యను ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు.



అంబేద్కర్ కాలనీ వాసులతో చర్చిస్తున్న తహశీల్దార్ సునీతాబాయి

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు



శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు



శ్రీకృష్ణుని చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 10:40 గంటలకు పూజా కార్యక్రమం, మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం యువతకు ఉట్టికొట్టే పందెంనిర్వహించారు. అనంతరం గ్రామంలో శ్రీకృష్ణ ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువత మండల వ్యాప్తంగా ఉన్న శ్రీకృష్ణుని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ పోషకాహార వారోత్సవాల కరపత్రాల విడుదల

అనంతపురం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి

రుద్రంపేటలోని బాలాజీ ఫార్మసీ కళాశాలలో గురువారం జాతీ య పోషకాహార వారోత్స వాల సందర్భంగా కరపత్రాలను రూపొందించి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల ఛైర్మన్ డాక్టరు పల్లె కిషోర్, మేనేజ్‌మెంట్ ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టరు శ్రీధర్‌లు పాల్గొన్నారు. దేశంలో పోషకాహార లోపాలను అధిగమించడానికి తీసుకోవాల్సి న ఆహారము, వివిధ పోషకాలపైన అవగాహన కల్పించడం ముఖ్యఉద్దేశ్యమని అన్నారు. సెప్టెంబరు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా జాతీ య పోషకాహార వారోత్స వాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం బాలాజీ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ ఆస్పరతి, తదితర ప్రాంతా లలో కరపత్రాలను పంపిణీ చేశారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న కళాశాల ఛైర్మన్ పల్లె కిషోర్, సిబ్బంది

## యువగళం పాదయాత్రపై దాడిని ఖండించిన దేగల

శింగనమల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో సజావుగా జరుగుతుంటే వైసీపీ అల్లరి మూకలు పాదయాత్రలో పాల్గొన్న వాలెంటీర్లు, టీడీపీ కార్యకర్తలపై దాడి చేయడాన్ని అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు జరిగిన పాదయాత్ర, వైసీపీ నాయకులు ఎన్నో ఆటంకాలు సృష్టించారని, భవిష్యత్తులో పాదయాత్రపై దాడులు జరిగితే ఎదర్కోవడానికి తాము సిద్దంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి వైసీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికల్లో ప్రజలే మీకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



దేగల కృష్ణమూర్తి

## డిసిహెచ్‌ఎస్‌లో 52 పోస్టులకు నోటిఫికేషన్ డిసిహెచ్‌ఎస్ వి.పాల్ రవికుమార్

అనంతపురం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి

ఉమ్మడి జిల్లాల్లోని డిసిహెచ్‌ఎస్ పరిధిలో ఉన్న ఆస్పత్రుల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ 52 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్టు డిసిహెచ్‌ఎస్ వి.పాల్ రవికుమార్ తెలిపారు. ఈ నెల 7వ తేదీ నుంచి 12వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. అధికార వెబ్‌సైట్‌లో మరిన్ని వివరాలకు సంప్రదించాలని కోరారు. ఫార్మసీ గ్రేడ్-2 కింద రెండు పోస్టులు, థియేటర్ అసిస్టెంట్‌కు 7, ల్యాబ్ టెక్నిషియన్ గ్రేడ్-2కు 2, ల్యాబ్ అటెండెంట్‌కు 1, పోస్టు మార్టేమ్ అసిస్టెంట్‌కు 3, మెడికల్ రికార్డు అసిస్టెంట్‌కు 2, జనరల్ డ్యూటీ అటెండెంట్‌కు 26, ఆఫీసు సబ్ ఆర్డినేట్‌కు 1, ప్లంబర్‌కు 5, రేడియోగ్రాఫర్‌కు 1, ఎలక్ట్రీషియన్‌కు 1, డెంటల్ టెక్నిషియన్‌కు 1 కింద కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కింద మొత్తం 52 పోస్టులను భర్తీ చేయనున్నట్టు చెప్పారు. అర్హులైన వారు ఈ నెల 12వ తేదీకల్లా దరఖాస్తులను వేసుకోవాలని తెలిపారు.

## ఈ-పంట నమోదులో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే సహించం

### - జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

పామిడి, సెప్టెంబర్ 07 ప్రభాతవార్త

ఈ-పంట నమోదులో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ ఆర్బీకేల ఉద్యోగులను హెచ్చరించారు. మండల పరిదిలోని ఎద్దులపల్లి, ఖాధరపేట గ్రామాల ఆర్బీకేల్లో గురు వారం జరుగుతున్న ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామ హేశ్వరమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఎద్దులపల్లి రైతులు, లక్ష్మక్క, మల్లిరెడ్డి, వరలక్ష్మి, ఖాధర్‌పేట రైతులు హనుమంతు, కొండయ్య, సంజీవ రాయుడు, లక్ష్మన్న, స్వామిల పొలాల్లో సాగు చేసిన వేరుశెనగ, కంది పంటలను పరిశీలించి ఈ-పంట నమోదు జరుగుతున్న తీరును వీక్షించారు. ఆర్బీకేల ద్వార అందుతున్న ప్రభుత్వ సేవలు, అందిస్తున్న ఎరువులపై రైతుల వద్ద ఆరా తీశారు. ఈకార క్రమంలో మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, ఏఈఓ శ్రీనివాసరావు, ఎంపిఈఓ అర్చన, విఎస్ఏ ఆధినారాయణ, రైతులు బైఫిరెడ్డి, వీరాంజనేయులు, ప్రతాఫ్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి, ఆర్బీకేల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



ఈ-పంట నమోదును పరిశీలిస్తున్న ఉమామహేశ్వరమ్మ

## డాక్టరేట్ పొందిన అన్నపూర్ణ

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా, అమరాపురం మండలం, ఆలదపల్లి గ్రామానికి చెందిన నరసింహప్ప కుమార్తె అన్న పూర్ణ శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో స్టాటి స్టికల్స్ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ పొ. మొహ్మద్ అక్తర్ పర్యవేక్షణలో ఆప్టిమైజేషన్ ఆఫ్ ప్రాబబిలిటీ ఆఫ్ యాక్సె ప్టెన్స్ బేస్డ్ ఆన్ ప్రిచెట్ అండ్ జనరలైజ్డ్ రేలేహ డిస్ట్రిబ్యూషన్స్ అనే అంశంపై పరిశోధనలు చేశారు. పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ఈమె వ్యా సాలు ప్రచురితమవడతంఓ అన్నపూర్ణను ప్రొఫెసర్ పి.మొహ్మద్ అక్తర్, ప్రొఫెసర్ కె.పుష్పాంజలి అభినందించారు. ఈ రోజు తమ కుమార్తె డాక్టరేట్ అందుకున్నందుకు చాలా సంతోషపడుతూ వారి తల్లిదండ్రులు నరసింహప్ప, భాగ్యమ్మ, సోదరులు శివ, కిరణ్, తాత రామప్ప, శుభాకాంక్షలు తెలియజేశారు.



అన్నపూర్ణ

## నేడు మండల స్థాయి గ్రీవియెన్స్ డే కార్యక్రమం

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం మండల స్థాయి గ్రీవియెన్స్‌డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ విజయభాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓ, ఆర్‌డిఓ తోపాటు వివిధ శాఖల జిల్లా అదికారులు పాల్గొంటారు. కావున మండల స్థాయి అదికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.

## ఇంటింటికీ మహాశక్తి చైతన్య రథయాత్ర

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 07 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం పాపంపేట గ్రామంలో టిడిపి మహి ళా నాయకురాలు, నాయకుల ఆధ్వ ర్యంలో మహాశక్తి చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించి టిడిపి పాల నలో చేసిన మంచి గురించి వివరిం చి మాజీ సిఎం చంద్రబాబు నాయు డు ప్రకటించిన మీని మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేసి రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీత మ్మను ఆఖండ మెజార్టీతో గెలిపించాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, లక్ష్మిదేవి, మాజీ ఎంపిపి మాధవి, పెద్ద లక్ష్మిదేవి, రామాంజినమ్మ, అనిత, కమాల్ బీ, హేమ, అక్కమ్మ, సుశీలమ్మ, సాలమ్మ, లీలావతి, టిడిపి నాయకులు అధిక సంఖ్యలో మహిళాలు పాల్గొన్నారు.



పాపంపేటలో మెనిఫెస్టో కర పత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 07 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామ పంచాయితీ సిండికేట్‌నగర్‌లో టిడిపి మండల కన్వీనర్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు జింకా సూర్యనారాయణ కుటుంబ సభ్యులు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కృష్ణాష్టమి సందర్భంగా బుధవారం రాత్రి నుంచి గురువారం సాయంకాలం వరకు అంజి నేయస్వామి దేవాలయంలో భజనాలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాష్టమి యొక్క విశిష్టతను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధిక సంఖ్యలో మహిళాలు, భక్తులు తదితరలు పాల్గొన్నారు.



అంజినేయస్వామి దేవాలయంలో భజనాలు చేస్తున్న దృశ్యం

# నూతన పెన్షన్లు పంపిణీ చేసిన తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి



మాట్లాడుతున్న తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి



పెన్షన్లు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు నియోజకవర్గ కనగానపల్లి మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో భాగంగా నూతనంగా మంజూరు చేసిన పెన్షన్లను రాప్తాడు సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి (చందు) ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈసందర్భంగా చందు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పెన్షన్ పెంచుతూ ఆయన మొదటి సంతకం చేశారన్నారు. చంద్రబాబునాయుడు కల్లబొల్లి మా టలతో నాలుగున్నర సంవత్సర కాలం గడిచి చివరి మూడు నెలలు జగన్‌మో హన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్‌ను రూ.2వేలు ఇసా_మని ప్రకటించిన తర్వాత రూ.2వేల రూపాయల పెన్షన్ అందజేసి చంద్ర బాబు ప్రజలను మోసగించాలని చూశారన్నారు. మరి జగనన్న ఇచ్చిన మాటకు కట్టు బడి ప్రతి ఏడాది కూడా రూ.250 పెంచుతూ రూ.3వేలు పెన్షన్ అందజే స్తామని అన్న మాట ప్రకారం ప్రతి యేడాది రూ.250లను, రూ.2 వేల రూపాయల నుంచి నేడు రూ.2750 పెంచిన పెన్షన్లను ప్రతి నెల 1వ తేది సూర్యోదయం కంటే మునుపు వాలెంటీర్ ప్రతి ఇంటికీ వచ్చి పెన్షన్ అందజే యడం జరుగుతున్నదన్నారు. సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ఎక్కడ కూడా వివక్షతకు తావులేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సం క్షేమ ఫలాలు ఇంటి వద్దకే చేరవేసే విధంగా గ్రామ వార్డు సచివాలయ వ్య వస్థల ద్వారా వాలెంటీర్ల ద్వారా కార్యక్రమాలను ముం దుకు తీసుకె ళ్తున్నారన్నారు. అభి వృద్ధిని సంక్షేమాన్ని రెండి టినీ రెండు కళ్లుగా భావించి రాష్ట్రం లో అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలను చేపట్టారన్నారు. చంద్రబాబునాయుడు 14 సం వత్సరాల కాలంలో ఎటువంటి అభి వృద్ధి చేశారు. చెప్పాలని ప్రశ్నించారు. మరి ఈనాడు బస్సు యాత్ర అనే పేరుతో చంద్రబాబునాయుడు యాత్ర చేపట్టి ఎక్కడికి వెళితే.. అక్కడ ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని, వీటన్నింటినీ ప్రజలు గమనించాలన్నారు. ఎవరు ప్రజలకు మంచి చేస్తారో గతానికి ఇప్పటికీ వ్యత్యాసాన్ని గమనించి రాబోయే ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీ నర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, జెసిఎస్ ఇన్‌చార్జ్‌లు, వివిధ శాఖల చైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతి నిధులు, పోలి ంగ్‌బూత్ మేనేజర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, పెన్షన్ దారులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎంరిలీఫ్ పండ్ చెక్కు పంపిణీ

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 07 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్ నగర్‌కు చెందిన యాలేటీ నాగరాజుకు సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావడంతో నాగరాజు భార్య యాలేటీ సుశీలకు సిఎం రిలీఫ్ పండ్ చెక్కును గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్, సచివాలయ కన్వీనర్ ఉట్టీ బాల కృష్ణ, వైకాపా నాయకులు లాలుస్వామి, వీరేష్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు యాలేటీ నాగరాజుకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశామన్నారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందివడం జరుగుతుందన్నారు. సిఎం రిలీప్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యం, విద్యకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.



సిఎంరిలీఫ్ పండ్ చెక్కు పంపిణీ చేస్తున్న దృశ్యం.

## ఎరువుల దుకాణాలను ఆకస్మాత్‌గా తనిఖీ

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 07 ప్రభాతవార్త:

అనంతపురం ఏడిఏ రవి, రూరల్ మండల వ్యవసా యశాఖ అధికారిని శశికళ కళ్యాణదుర్గం రోడ్డులోని ఎన్ఆర్ పురుగుల మందుల దుకాణాలను ఆకస్మాత్‌గా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ దుర్గం రోడ్డులోని ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణంను, తనిఖీ చేయగా రూ.14లక్షల 18 వేల 500 విలువ గల ఎరువులు అను మతి లేనివి గుర్తించి వాటీని సీజ్ చేసి తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఎటువంటీ అమ్మకాలు చేయ కుడదాని హెచ్చరించడం జరిగిందన్నారు. అనుమతి లేని ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలు అమ్మితే అటువంటీ దుకా ణాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతో పాటు వాటీ లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం రాచానపల్లి పంచాయితీలోని ఆర్‌బి కేను తనిఖీ చేసి ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించి, ఈ పంట నమో దును, ఈకేవైసి త్వరగా చేయాలని ఆర్‌బికే సిబ్బందికి తెలియజేశారు.



ఎరువుల దుకాణలోని రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం.

# నేడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం రాక

శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 07, ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఈ నెల 8వ తేది శుక్రవారం పుట్టపర్తి రానున్నట్లు శ్రీసత్యసాయి జిఆల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆయన 8వ తేది ఉదయం కర్నూలు జిల్లా ఆలూరు నుండి రోడ్డు మార్గం గుండా బయలుదేరి శుక్రవారం పుట్టపర్తికి రాను న్నటుల తెలియజేశారు. కలెక్టరేట్‌లో స్పందన సమావేశ మందిరం నందు పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల జడ్పి ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపి గోరంట్ల మాధవ్, పెనుకొండ సబ్ కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు, జలవనరుల శాఖ అధికారులు తదితరులు పాల్గొంటారన్నారు.

# ఏపిలో రైతు బ్రతకాలంటే వైఎస్ జగన్ గద్దె దిగాలి

**( మొదటి పేజీ తరువాయి )** అనంతపురం జిల్లాలో 5.77 లక్షల సాగు భూమి ఉంటే 3 లక్షల ఎకరాల్లో కూడా పంటలు వేయలేదన్నారు. ఈ ఏడాది వేరుశనగపరిస్థితి సరిగా లేదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి ఏనాడూ సమీక్ష చేయలేదని, చేసినా అతనికి అవగాహన ఉండదని, తెలియకపోతే తెలుసుకునే ప్రయత్నం చేయడని సీఎం మూర్ఖత్వంతో రాష్ట్ర రైతాంగం మునిగిపోయే పరిస్థితి ఏర్పడిందని చంద్రబాబునాయుడు ధ్వజమెత్తారు. టిడిపి ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెట్టామన్నారు. టీడీపీ ఐదేళ్ల హయాంలో 41,194 కోట్లు వ్యవసాయానికి కేటాయించామన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయానికి నిధులు బాగా తగ్గించింది. సీఎం పొలా ల్లోకి వెళ్లి రైతులతో మాట్లాడితే వారి సమస్యలు తెలుస్తాయి, ఆ పనిమాత్రం చేయడు, రైతు భరోసా కేంద్రాలు రైతు దగా కేంద్రాలుగా మారాయి. వ్యవస్థలపేర్లు మారిస్తే సరిపోదు వాటితో సక్రమంగా పని చేయిం చాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం జగన్ ఏటా ప్రతిరైతుకు 12,500 ఇస్తానన్నారు. ఇస్తున్నది మాత్రం 7500 మాత్రమే. పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సిడి, గిట్టుబాటు ధర లేకుండా చేశారు. రైతులు తీసుకునే రుణాలపై ఏడు శాతం వడ్డీ వేస్తున్నారు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయినట్లుగా చేశాడని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మీటర్లను బిగించమని చెబుతుంటే ఏపిలో మాత్రం మీటర్లు బిగిస్తామంటున్నారు. రైతులన్నా, వ్యవసాయం అన్నా ఈ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చులకన అని ఆయన ధ్వజమెత్తారు. సాగునీటి ప్రాజెక్టులపై టీడీపీ హయాంలో 69వేల కోట్లు ఖర్చు పెడితే వైసీపీ ప్రభుత్వం వచ్చాక 12వేల కోట్లు మాత్రమే పెట్టింది. ఎంత వ్యత్యాసమో రైతులు గమనించాలి. టీడీపీ ప్రభుత్వం రాగానే గతంలో అనంతపురం జిల్లాలో ప్రారంభించిన అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు, తాగునీరు అందిస్తామన్నారు. ఏపిలో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే..గోదావరి నీటిని అమరావతి సమీపంలోని వైకుంఠం పురం రిజర్వాయర్‌లో నిల్వ చేసి అక్కడి నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువకు తరలించి సాగర్‌లోని నీటిని శ్రీశైలంలో పొదుపు చేసి రాయలసీమలోని ఒక్కో జిల్లాకు 60-70 టీఎంసీలు ఇచ్చే వారమన్నారు. ఇలాంటి ఆలోచనలతో టీడీపీ ప్రభుత్వం తయారు చేసిన ప్రణాళికలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంసం చేశారని నేను అనుకున్నది జరగాలంటే రైతులు కూడా చైతన్యవంతులుకావాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు టీడీపీ జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, టిడిపి నేతలు బికె.పార్థసారధి, ప్రభాకర్‌చౌదరి, శ్రీధర్‌చౌదరి, జిల్లా నాయకులు ఉమా మహేశ్వరనాయుడు, ఉన్నం హనుమంతరాయ చౌదరి, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో సిబ్బంది ఉన్నా..

# జరగని పనులు..పాటించని సమయపాలన



సమయం పదిన్నర కావస్తున్న కూడా ఇద్దరే హాజరైన బొచ్చుపల్లి సచివాలయం



చిన్నంపల్లి సచివాలయంలో II సమయంలో నలుగురు సిబ్బంది మాత్రమే ఉన్న దృశ్యం



కైరేవు సచివాలయంలో II గంటలైనా కూడా ఒక్క సిబ్బంది కూడా లేని దృశ్యం ఫైల్‌ఫోటో

**( మొదటి పేజీ తరువాయి )** రైతులు విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ పని చేస్తున్నటువంటి కార్యదర్శి. ఇంకొక సచివాలయానికి రెగ్యులర్ కావడంతో అక్కడ ఎక్కువ శాతం విధులు నిర్వహిస్తూ ఇక్కడికి రావడం చాలా తక్కువ అని అక్కడ ప్రజలు తెలిపారు. చిట్ట చివరన మండలానికి ఉన్నటువంటి సచివాలయం తిప్పనపల్లి సచివాలయం. ఇక్కడ పనిచేస్తున్నటువంటి ఆరోగ్య సిబ్బంది దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లినారు. ఇక్కడ సిబ్బంది కొరత చాలా ఉంది. ములకలేడు, పెరుగుపాళ యం, తిప్పనపల్లి, మూడు సచివాలయానికి సంబంధించి, పంచాయితీ కార్యదర్శిలు ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. అది కాక ఇక్కడ గోపాలమిత్ర పశువర్ధులు కూడా ఎవరూ లేరు. ఈ రోజు చెప్పుకుంటూ పోతే మండల వ్యాప్తంగా ప్రతి సచివాలయంలో కూడా చాలా ఇబ్బందులే ఉన్నాయి. సిబ్బంది సమయ పాలన కావచ్చు, సిబ్బంది కొరతతో పలు చోట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి సమయపాలన పాటించని సిబ్బందిపైన, సిబ్బంది కొరత ఉన్న సచివాలయానికి వెంటనే సిబ్బంది నియమించి సమయపాలన పాటించకుండా పనిచేస్తున్న సిబ్బందిని హెచ్చరించి, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సచవాలయ వ్యవస్థ పనిచేసే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# నారా చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం

**( మొదటి పేజీ తరువాయి ) 300 వాహనాలతో గుత్తి సభకు అర్బన్ టిడిపి శ్రేణులు :** గుత్తిలో భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొనేందుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో అర్బన్ టిడిపి శ్రేణులు ఆధ్వర్యంలో 300 వాహనాలతో భారీగా చంద్రబాబు కాన్వాయ్‌ని అనుసరించి వెళ్లారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళీ, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, నటేష్, చౌదరి, మార్కెట్‌మహేష్, గుర్రం నాగభూషణ, ముక్తియార్, గోపాల్‌గౌడ్, బోయపాటి బాలప్ప, రాజారావు, రఫీ, జేయం బాషా, తెలుగు మహిళలు విజయశ్రీరెడ్డి స్వప్న, సంగా తేజశ్విని, జానకీ, సరళ, కృష్ణవేని, వరలక్ష్మి, వెంకటలక్ష్మి, మణెమ్మ, క్లస్టర్ ఇన్ చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, మాజీ కార్పోరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.





**CHANGE OF NAME**

I KANDURI JAGADEESH (OLD NAME) S/O KANDURI SATHYANARAYANA D.NO-4-1-17/A JARAKABADALA STREET URAVAKONDA 515812 Changing my Name from KANDURI JAGADEESH (Old Name) To **KANDURI JAGADESH** (New Name), HENCE FORTH, I WILL BE CALLED AS **KANDURI JAGADESH** (New Name for all purposes.

(TH_ATP)

# భవిష్యత్తు మనదే

## - శ్రేణులకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు భరోసా
## - పామిడి టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు ఘనస్వాగతం



.టిడిపి శ్రేణులతో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు



కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముం దుకు సాగుతున్న టిడిపి అధినేత చంద్రబాబు

పామిడి, సెప్టెంబర్ 07 ప్రభాతవార్త

ప్రజలంతా సైకో పాలనకు చరమగీతం పాడేందుకు సిద్దంగా ఉ న్నారని టిడిపి విజయం సాధిస్తుందని భవిష్యత్తు మనదేనని ఆ పార్టీ జాతీయ అద్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు శ్రేణులకు భరోసా ఇచ్చారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరు తో జిల్లాలో పర్యటిస్తున్న టిడిపి జాతీయ అద్యక్షులు, మాజీ ము ఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం అనంతపురం నుండి గుత్తికి వెళ్తుండగా పామిడి జాతీయరహదారిలో గుంతకల్లు ఇన్‌చార్జ్, మాజీ ఎమె ల్మెల్యే జితేంద్రగౌడ్ ఆయన కుమారుడు యువ నాయకులు ధర్మతేజగౌడ్ ఆద్వర్యంలో పెద్దఎత్తున ఘనస్వాగతం పలుకగా అక్కడున్న వందలమంది కార్యకర్తలకు విజయకేతనాన్ని చూపిస్తూ అభివాదం చేసిన ఆయన కొద్దిసేపు శ్రేణులు ప్రజలతో ముచ్చటించారు. ప్రజ ల కోసమే తెలుగుదేశంపార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. ఒక్క చాన్స్ అం టూ అధికారాన్ని చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యంగా మారిందని ఆరోపించారు. వైసీపీ పాలనలో ప్రజలు నిర్లక్ష్యానికి గురయ్యా ర ని ధగాపడ్డ ప్రజలకు టిడిపి గ్యారెంటీ ఇస్తుందని తద్వార వారి భవిష్యత్తు మారబోతుందన్నారు. ప్రజాసంక్షేమాన్ని గాలికొందిన జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రా న్ని అప్పుల ఊభిలో నెడుతున్నారని ఫలితంగా అన్నివర్గాల అభివృద్ధి అంద కారంగా మారిందన్నారు.

నియంత పాలనను కొ నసాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డికి తగిణ గుణపాఠం నేర్పుతూ టిడిపిని గెలిపి ంచేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పామిడిలో అధినేత చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలుకేందుకు స్థానిక టిడిపి నాయకులను సమన్వయం చేసుకుంటూ పెద్ద ఎత్తున జనస మీకరణ చేయటంలో గుంతకల్లు టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమె ల్మెల్యే జితేంద్ర గౌడ్ ఆయన కుమారుడు యువనాయకులు ధర్మతేజగౌడ్ సఫలీకృతుల వ్వగా జై టిడిపి జైజై టిడిపి.. చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అం టూ ఆయనకు ఘనస్వాగతం పలుకటం గమనార్హం.

# కన్నుల పండుగగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## - భారీ ఎత్తున భక్తులు హాజరు









వి.కొట్టాలపల్లి గ్రామంలో గురువారం శ్రీకృష్ణ జన్మా ష్టమి వేడుకల దృశ్యాలు →



అనంతపురం,
సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

యాడికి మండలం వి.కొట్టాలపల్లి గ్రామంలో గురువారం శ్రీకృష్ణ జన్మా ష్టమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. భక్తి శ్రద్దలతో భక్తులు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. గ్రామంలోని శ్రీకృష్ణమందిరం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఈ వేడుకలకు హాజరయ్యారు. గురువారం ఉదయం పూజలు, అర్చన, అభిషే కాలు ఘనంగా జరిగాయి. మద్యాహ్నం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణ మందిరం ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఉట్టికొట్టే కార్యక్రమంలో యువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి శ్రీకృ ష్ణుని ఉత్స వ విగ్రహాన్ని గ్రా మంలో అత్యంత వైభవంగా పల్లకిలో నిర్వహించారు. శ్రీకృష్ణ మందిరం కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. శ్రీకృష్ణ మందిరం ధర్మకర్త శ్రీని వాస్ యాద్, శివాలయం ధర్మ కర్త కొమ్మ ప్రసాద్‌రెడ్డి, యువ నాయ కుడు కాయపాటి ప్రసాద్, శ్రీకృష్ణ మందిరం కమిటీ సభ్యులు గంగరాజు, రఘు రాములు తదితర గ్రామ పెద్దలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడు కల్లో వైసీపీ అనంతపురం జిల్లా కన్వీనర్ పైలా నరసింహయ్య, యాడికి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికే సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



మహిళలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

పేదల అభ్యున్నతికే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. ఆమె గురువారం మండల పరిధిలోని చీలేపల్లి, కొరి విపల్లి, జులా కాలువ, పి.జలాలపురం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు. లబ్ధి పొందిన బుక్లెట్ ద్వారా వారికి వివరించారు. గ్రామల్లో ఆమె దృష్టికి వచ్చిన సమస్యలను సంబందిత అధికారుల ద్వారా వెం టనే పరిష్కరించాలని సూచించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే పరామావదిగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుట్తుందనా ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యంగా ప్రతి పక్ష పార్టీలు అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను మభ్య పెడుతు న్నాయ ని, వాటిని తిప్పి కొట్టాలన్నారు. రాష్ర్టట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ప్రతి ఒక్కరికీ సంక్షే పథకాలు అందేలా చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కొనసాగుతోందని, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల తోపాటు అభివృద్ధి పథకాలు ముఖ్యమంత్రి చేప ట్టినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజా బలంతో మళ్లీ ముఖ్య మం త్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపిం చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెత పాటు రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, వైసీపీ నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సర్పంచులు రాజారె డ్డి, శ్రీనివాసులురెడ్డి, ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్య కర్తలు, సచివాలయ ఉద్యోగులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైఎస్ కుటుంబం జోలికివస్తే చూస్తూ ఊరుకోం..!

## - చంద్రబాబు 75 ఏళ్ల వయసులో దిగజారి వ్యాఖ్యలు చేస్తున్నారు - జిల్లా పర్యటనలో ఆయన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం - చంద్రబాబుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

విశ్వసనీయతకు మారు పేరైన వైఎస్ కుటుంబం జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని తగిన రీతిలో బుద్ధి చెబుతామని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు వైఎస్ కుటుంబం గూర్చి మాట్లాడుతూ వైఎస్ విజయమ్మ సైకో కొడకును కనిందని ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ తీవ్రంగా తపు ్ప బట్టారు. 75 సంవత్సరాల వయసు కల్గిన ఒక పెద్ద మనిషి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం, ఇంత దిగజారి మాట్లాడటం సిగ్గుచేటని చంద్రబాబు బేషరతుగా విజయమ్మకు క్షమాపణ చెప్పాలన్నారు. గురువారం ఎమ్మెల్సీ విలేఖరులతో మాట్లాడారు. 40 సంవత్సరాల అపారమైన రాజకీయ అనుభ వం ఉందని చెప్పుకునే చంద్రబాబునాయుడు కుటుంబ వ్యవస్థపట్ల మహిళ లపట్ల ఇంత నీచంగా మాట్లాడటం తన దిగజారుడు తనానికి నిదర్శమని వై.శివరామిరెడ్డి విమర్శించారు. వైఎస్ విజయమ్మ, రాజశేఖరరెడ్డి దంపతులు ఎన్నో త్యాగాలుచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయా ల్లోనే కాకుండా దేశ రాజకీ యాల్లో సైతం ఆదర్శప్రాయులుగా నిలిచారని అలాంటి వారిని విమర్శించడం తగదన్నారు. చంద్రబాబు హంద్రీనీవా సులజ స్రవంతి కాలువ వద్ద సెల్ఫీ తీసుకోవడం హాస్యాస్పందంగా ఉందన్నారు. హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని 40 టీఎంఈసీల నుండి కేవలం 5 టీఎంసీలకే చంద్రబాబు తగ్గిస్తే రాయ లసీమను సస్యశామలం చేయడానికి అపర భగీరధు డిలా దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి 40 టీఎంసీలకు పునరుద్ధరించి కాలువను తవ్వించగా దాని ముందు నిల్చొని చంద్రబాబు తానేదో సాధించి నట్లు సెల్ఫీలు దిగడం ఎబ్బెట్టుగా ఉందన్నారు. 14 సంవత్సరాలపాటు ముఖ్య మంత్రిగా ఉన్న చంద్రబాబు ఏనాడు రైతుల గురించిగాని వ్యవసాయం గురించిగాని ఆలో చించిన వ్యక్తి కాదని వ్యవసాయమే దండగని చెప్పిన వ్యక్తి ఈరోజు పొలాల్లో పంటలను పరిశీలించి సెల్ఫీలు తీసుకోవడంపై రైతాంగం విస్తుపోతోం దన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, పంటనష్టం, బీమ ఇలా అనేక రకాలైన పథకాలు ప్రవేశపెట్టి రైతులకు అండగా నిలబడిన నాయకుడు దివంగత మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ రైతు భరోసా కేం ద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా రైతుల కోసం అనేక సంక్షేమ కార్య క్రమాలు తీసుకొచ్చి వ్యవసాయానికి కావలసిన అన్ని సహాయ సహకారాలు ఉన్న ఊళ్లోనే సమ కూర్చుతుండటంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. అలాంటి ముఖ్యమంత్రి జగన్ గూర్చి నోటికొచ్చినట్లు మాట్లాడటాన్ని రైతులు జీర్ణించు కోలేక పోతున్నారన్నారు. నోటికొచ్చినట్లు అబద్దాలు మాట్లాడుతూ ప్రజ లను మభ్యపెట్టే ప్రయత్నా ల్లోవున్న చంద్ర బా బు, లోకేష్‌ను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేర న్నారు. గత ఎన్నికలతోనే తెలుగు దేశం పార్టీ కు కాలం చెల్లిపోయిందని ఇక రాబోయే ఎన్ని కల్లో ఆ పార్టీ ఒక్క సీటు కూడా గెలిచే పరిస్థితి లేదని వై.శివరామిరెడ్డి అన్నారు.

ఐటీ నోటీసుల విషయంలో చంద్రబాబు గిలిగిలా కొట్టుకుంటున్నాడు :

ఐటీ నోటీసుల విషయంలో చంద్రబాబు గిలగిలా కొట్టుకొంటున్నారని ఐదు రోజులుగా చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్, ఎల్లో మీడియా అంతా ఎక్కడి దొంగలు అక్కడే గప్‌చుప్ అన్న చందంగా ఉన్నారని ఎమ్మెల్సీ వై.శివ రామిరెడ్డి విమర్శించారు. చంద్రబాబు తన అనుకూల మీడియాతో పాటు ఇతర మీడియాల్లో కూడా ఐటీ నోటీసుల వార్తలు కాకుండా మేనేజ్ చేయ డం అత్యంత జుగుప్సా కరమన్నారు. ఎల్లో సిండకేట్ జర్నలిజాన్ని వ్యాపార సిండికేట్‌గా మార్చుకొని బాబుకు భజన చేస్తున్నారని చంద్రబాబు వెన్నుపోటు పొడిచినా, ఓటుకు కోట్లు కేసైనా, అమరావతి, ఐటీ స్కాంలు ఏవైనా ఎలా కవరప్ చేయాలా అనే ప్రయత్నాల్లో ఎల్లో మీడియా ఉంటోం దన్నారు. తన అవినీతి ఎవరికీ కనిపించదని చంద్రబాబు అనుకొంటున్నారని ఆయన అపర ధృతరాష్ట్రుడు లాంటి వాడని అన్నారు. ఇది చంద్రబాబు అవినీతి సముద్రం లో ఒక నీటి బొట్టు మాత్రమేనని ఆయనకు అవినీతి కొత్తేమీకాదన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల నిర్మాణం, హైకోర్టు నిర్మాణం, పేరుతో 118 కోట్ల ఐటీ నోటీసులు చాలా పెద్ద నేరాలని వాటిని కప్పిపు చ్చుకొని సాను భూతిని పొందడానికి సన్నాయి నొక్కులు నొక్కుతూ రెండు మూడు రోజుల్లో తనను అరెస్టు చేసే అవకాశం ఉందని హింట్లు ఇస్తున్నారని చట్టం తన పని తాను చేసుకుంటూ పోతోందని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు.

# మిడ్‌పెన్నార్ ప్రాజెక్ట్ వద్ద సెల్ఫీఛాలెంజ్ చేసిన మాజీ సిఎం చంద్రబాబు



ప్రాజెక్ట్ వద్ద సెల్ఫీచాలెంజ్ చేస్తున్న చంద్రబాబు

గుత్తి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

నియోజకవర్గంలో గుత్తి, పామిడి పట్టణాలకు శాశ్వతంగా నీరు అందించే మిడ్‌పెన్నార్ ప్రాజెక్ట్ వద్ద గురువారం మాజీ సిఎం చంద్రబాబునాయుడు సెల్ఫీఫోటో దిగి ఛాలెంజ్ విసిరారు. ప్రజలందరికి నీరు అందించాలని 2018లోనే 173 కోట్లతో ప్రాజెక్ట్ ప్రారంభించామన్నారు. అయితే సైకో జగన్ పాలన రాగానే నిర్మాణాలు అటకెక్కాయన్నారు. 4 సంవత్సరాల కాల వ్యవ ధిలో 25 కోట్లు ఖర్చు చేసిన పాపానపోలేదని విమర్శించారు. తాము అధికా రంలోకి రాగానే యుద్ధప్రాతిదికన నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. బాబు పర్యటనను పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, జీవానం దరెడ్డి, వెంకటశివుడుయాదవ్, కెసి హరిలు భారీ స్థాయిలో ఏర్పాట్లు గావిం చారు. గతమాలలతో ఘనస్వాగ తం పలికారు. టోల్ ప్లా జా వద్ద తాడిపత్రి ము న్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభా కర్‌రెడ్డి చంద్రబాబు నా యుడును సన్మానించా రు. ఈ కార్యక్రమంలో హ రినాథ్‌గౌడ్, పవన్ కు మా ర్‌గౌడ్, రవి, బద్రి వ లి, జిలాన్, శ్రీకాంత్, దిల్‌కాశీనా, భాస్కర స్వామి, వీరేష్, శ్రీనివా సయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రూ.2.5 కోట్లతో నూతన సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి



సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంట్రామిరెడ్డి

ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త: ధర్మవరం పట్టణ పరిధిలోని గురువారం పోతుల నాగేపల్లి జగనన్న కాలనీలో రూ.2.5 కోట్లతో నూత నంగా నిర్మించిన 33/11 కెవివి సబ్ స్టేషన్‌ను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంట్రా మిరెడ్డి లాంచనంగా ప్రారంభించారు.అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ లోని నూతనంగ అమర్చిన పరికరాలను సప్లై చానల్ వారు పరిశీలింయి ప్రజలకు అందించే సేవలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే మాటా ్లడుతూ జగనన్న కాలనీలో 6700 పైగా ఇళ్లను నిర్మించడం జరుగుతుందని వీరందరికీ విద్యుత్ సరపరాలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చేసేందుకే ఈ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించడం జరిగిందన్నారు.ఈ విద్యుత్ సబ్‌స్టేషన్ ద్వారా జగనన్న కాలనీలకే కాకుండా రూరల్ పరిధిలోని పోతుల నాగే పల్లి,తుంపర్తి,మోటమర్ల,సీసీకోత్తకోట తదితర ప్రాంతాలలోని రైతాంగానికి నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని తెలిపారు.గతంలో అయితూ ఈ ప్రాం తాలకు ఎర్రగుంట విద్యుత్ సబ్‌స్టేసన్ ద్వారా విద్యుత్ సరఫరా అవుతు ఒడడంతో లోడు ఎక్కువై నాసిరకంగా విద్యుత్ సరఫరా కావడంతో అటు రైతులు,ఇటు ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని తెలిపారు.ఈ సమర్యను పరిస్కరించడానికి ఈ సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వర్షాలు సంవృ ద్ధిగా కురు స్తుండడంతో ప్రజలు వ్యవసాయం పట్ల మక్కువ చూపుతున్నారని తెలి పారు. అంతేకాకుండా కొత్తగా మరిన్ని విద్యుత్ సబ్‌స్టేషన్ లను బత్తలపల్లి మండలం అప్రా చేరువు, ముదిగుబ్బ మం డలం దొరి గల్లు ప్రాంతాలలో నూత ్నంగా నిర్మించేందుకు ప్రభు త్వం వేగవంతమైన చర్యలను చేపట్టిం దన్నారు. తద్వారా రైతులకులో ఓల్టోజీ సమస్య పూర్తిగా నివారించడం జరు గుతుం దని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి,వైస్ చైర్మన్లు వేముల జయరామిరెడ్డి,శంషాద్ బేగం,విద్యుత్ ఎస్ఈ సురేంద్ర, ఈఈ రమేష్,డిఈఈ కిరణ్ కుమార్,డిఈఈ కన్స్ట్రక్షన్ శ్రీకాంత్‌రెడ్డి,రూరల్ ఎఈ జానకీ రామయ్య,డి1డి2 ఏఈలు కొండారెడ్డి, నాగభూషనం,పట్టణ సచివా లయ కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయి కుమార్, పోతుల నాగేపల్లి,సిసి కోత్తపేట సర్పంచ్‌లు మౌనిక, పల్లి విష ్ణవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా కొరకు సహకరించండి



పార్టీ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ కొండయ్య

పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ కొరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఒ) కొండయ్య వివిధ రాజకీయ పార్టీ లప్రతినిధులను కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని డిఆర్ఓ ఛాంబర్ నందు ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతోసమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్బంగా డిఆర్ఓ మాట్లాడుతూ, తోలగించి ఓటర్లకు సజావు గా నోటీసులు పంపిచే ప్రక్రియ కొనసాగుతోందని, ముఖ్యంగా మృతిచెందిన ఓటర్లకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు పొందడం లేదా పంచనామా నిర్వహించి ఓట్లను తొలగించడం ఆన్‌లైన్ ద్వారా చేయడం జరిగిందన్నారు. నూటికి నూరుశాతం స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేయాలన్నదే ఎన్నికల సంఘం ప్రధాన ఉద్దేశ్యమని, జిల్లాఓ ఇంటింటా పరిశీలనమరియు పునః పరిశీలన కార్యక్రమం విజయవంతం అయ్యిందన్నారు. నవంబ్ 1, 2022 నుండి సెప్టెంబర్ 9, 2023 వరకు వచ్చిన ఫారం 6,7,8 ఇంటింటా ఓటర్ల సర్వే కార్యక్రమం రిజెక్ట్ చేసిన దరఖాస్తులు 4,174 ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి నగేష్ నాయుడు, బిఎస్‌పి రాయుడు, సిపిఐ డి.ఆంజనేయులు, సిపిఎం గంగాధర్, వైఎస్ఆర్‌సిపి రంగారెడ్డి, టిడిపి మనోహర్, జనసేన అబ్దుల్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి రూరల్, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో జాతీయ రోడ్డు విస్తరణ పనులను వేగవం తం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికా రులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నందు జాతీయరోడ్డు విస్తరణ పనులపై సంబంధిత ఆర్‌డిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధికి ప్రధానమైన మౌళిక వసతుల కల్పనలో జిఅల్లలో జాతీయ రహదారుల నిర్మా ణంలో పురోగతి ఉండాలన్నారు. ఇప్పటికే అత్యధిక రోడ్డు ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టామని, 1200 ఎకరాలకుభూమికి అవార్డు ప్రకటిం చడం జరిగిందని, 800ఎకరాల భూమిని సేకరించడం జరిగిందన్నారు. మిగిలిన భూముల త్వరితగతిన పూర్త చేయాలని, ఎన్‌హెచ్ 42, ఎన్‌హెచ్ 716, 342 రోడ్ల నిర్మాణ పనులకు భూసేకరణ కార్యక్రమం వేగవంతం చేయ్యాలని తెలిపారు. తొలుత జిల్లాకు జి.కొత్తపల్లి-గోరంట్ల, జాతీయ రోడ్డు, ముదిగుబ్బ బైపాస్, కదిరిబైపాస్, కైలాపల్లి ఆర్‌ఓబి, బెంగుళూరు టు కడప, హిం దూపురం, పుట్టపర్తి వంటి ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటికితో రోడ్డు పనులు వేగవంతం చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు సమన్వయంగా పని చేసి ఎక్కడెక్కడ భూ పరిహారం రైతులకు అందలేదు. సంబంధిత తహా శీల్దార్లు గుర్తించి వారికి పరిహారం అందించే విధంగా కార్యక్రమాలు చేప ట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రోడ్డు ఇఇ జగదీష్ గుప్తా, గిడయ్య, ఆర్‌డిఓలు కదిరి రాఘవేంద్ర, ధర్మవరం తిప్పే నాయక్, పుట్టపర్తి భాగ్య ర్యేఖ సంబంధిత తహాశీల్దార్‌లు, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, సంబంధిత తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సతీ సమేతంగా మల్లేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎస్పీ శ్రీనివాసురావు



ఎస్పీకి ఆలయ విశిష్టతను వివరిస్తున్న అర్చకుడు



ఎస్పీని సన్మానిస్తున్న దృశ్యం

కంబదూరు,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త: కంబదూరు మండల కేంద్రంలో వెలసిన పురాతన మల్లేశ్వర స్వామి వారి ని గురువారం అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీనివాసువారు సతీ సమేతంగా దర్శించుకున్నారు.అంతకు మునుపు అర్చకులు వేద మంత్రాలు మేళ తాళాలతో ఎస్పీకి ఘన స్వాగతం పలి కారు.ఈ సందర్బంగా ఎస్పీ శ్రీనివాసరావు తన సతీమణి తో కలసి ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేపట్టి మల్లేశ్వర స్వా మి వారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అర్చ కులు దుర్గ ఎస్పీకి ఆలయం యేక్క చరిత్ర ప్రసురాన్ని వివరిం చారు.అనంతరం ఎస్పీని ధర్మకర్త వెంకటేసులు.జిల్లా వైసీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలి శంకరప్ప,సచివాలయ మండల కన్వీనర్ గంగాధర శాలువాతో సన్మానించారు.ఎస్పీ మాట్లాడుతూ ఆలయ శిల్ప కళ వైభవం భక్తులను ఆకర్షించే విధంగా ఉందన్నారు.ప్రధానంగా గర్భగుడిలోని శివలింగం,నంది విగ్రహం,ఒక అద్భుతం అని కొనియాడారు.ఎస్పీ వెంట సీఐ శ్రీనివాసులు,ఎస్ఐ రాజేష్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.